


సాయంత్రం పూట మల్లె పందిరి ప్రక్కన శరత్ "దేవదాసు" చదువుతున్న నేను, ఎవరో వచ్చినట్లు అలికిడైతే వులికిపడి గేటువైపు చూశాను. ఆ వచ్చింది నా స్నేహితురాలు పార్వతి. "అబ్బ! ఎన్నాళ్ళయిందే నిన్ను చూసి. రారా! చాలా మారిపోయావు సుమా! అమ్మ, తమ్ముడు, చెల్లాయి, ప్లస్ నీ వుద్యోగం అంతా క్షేమమేనా? అన్నట్లు నీకు పెళ్ళి నిశ్చయమైనదట కదూ!" అని యిలా ఏదో అడగబోతూ, విసుగుతో కూడిన నవ్వుతో నా వైపు అలాగే చూస్తూ నిలబడిపోయిన పార్వతిని చూసి, అతిగా వాగేస్తున్నానన్న విషయం గుర్తుకు రాగా చిన్నగా నవ్వేశాను.

పార్వతి మాత్రం నావైపు యిలా సూటిగా చూసి "నీకు బుద్ధిలేదు" అని స్టేటుమెంటు నా ముఖాన పడేసి, నాకులేని తనకు వున్న బుద్ధేమిటో కనుక్కుందా మనుకునే లోపలే ఇంట్లోకి మాయమైంది. పార్వతి అలా లోపలికి వెళ్ళిందంటే కొంప మునిగిందన్నమాటే! బామ్మని కాకాపట్టి ఏ జంతికలో, అరిసెలో టిఫిన్ కొట్టి, అమ్మతో కాసేపు బాతాఖానీ కొట్టి, మంచి టీ తాగి తీరిగ్గా అరగంట తర్వాతగ్గానీ నా ముఖం చూడదు ఇలా పరిస్థితి విషమించకుండా వుండాలంటే, చెవిపట్టుకుని దాన్ని బయటకు లాక్కొచ్చేయటం ఒక్కటే సుదూరంలో కనిపించే మార్గాంతరం. ఇది తక్షణం అమలు పెట్టాలని లోపలికి అడుగు పెట్టానో లేదో రివ్వున పార్వతి దూసుకువచ్చి, ఒక చేత్తో టిఫిన్ ప్లేటు, మరో చేత్తో నాచేయి పట్టుకుని బరబరా మేడమీదకు లాక్కుపోయి "రప్"మని కింద కూలేసి, బలవంతంగా నా నోట్లో ఓ చిన్న లడ్డూముక్క పెట్టి, సీరియస్‌గా నావంక చూసి "అమ్మడూ! నేనో బుల్లి కథ చెబుతాను. అడ్డు ప్రశ్నలేయకుండా విను!" అని నా అంగీకారంతో పని లేకుండా చెప్పుకు పోసాగింది.

"అనగనగా ఓ అబ్బాయి! కోటేరులాంటి ముక్కు కొనమీద సీమ పచ్చిమిరపకాయంత కోపం మాత్రం వున్న చిన్నవాడు, ఆధునిక యుగంలో ఆదర్శ భావాలే ఆస్తిపాస్తులుగా, అయిదు వందల రూప్యముల ఉద్యోగమే పురుష లక్షణముగా, యువతీ జన సంరక్షణమే అణువణువునా రంగరించుకున్న చక్కని అందగాడు రమేష్ నామధేయుండు ఒకడు గలడు."

"ఎచట?"

"ఇచట మాత్రం కాదు రాజమండ్రి యందు."

"వున్నా మనకేమి?"

"అతగాడిని నీ చెలికత్తె అయిన ఈ పార్వతికి జతగానిగా మన పెద్దలు... సారీ!... మా పెద్దలు నిశ్చయించినారు గాన బంధుమిత్ర సమేతంగా, నువు మాత్రం వారం రోజుల ముందుగా విచ్చేయవలె. రాకున్న కఠిన శిక్ష విధింపబడును. చెవి మెలిపెట్టి, బుగ్గ గిల్లి, యింకా..."

"స్టాప్! నీకు పెళ్ళి — నాకు శిక్షా! ఇదెక్కడి మిత్ర ద్రోహమోయ్! అయినా నేను రాకుండా నీ మెడలో తాళి కట్టడానికి ఆ రమేష్ గార్కి ఎన్ని గుండెలు?"

"కేవలం రెండు. అంతే!"

"అదేమిటి? నీ గుండెగానీ ముందే ట్రాన్స్‌ఫర్ చేశావా?"

"కరెక్ట్! నిజం చెప్పొద్దూ! పెళ్ళిచూపులకు వచ్చినప్పుడు యువతులు– పెళ్ళిళ్ల సమస్యలు, కట్నాలు, ఆడపిల్లల తల్లిదండ్రుల

అగచాట్లు, వర్గైరాలను గురించి పెద్ద స్పీచ్ దంచేసి, పైసా కట్నం తీసుకోకుండా, నిరాడంబరంగా పెళ్ళి చేసుకుంటానని ఆ పెద్ద మనిషి అనేసరికి, నన్ను నేను మరచిపోయి, "కట్నం యివ్వలేనోయ్, నా పిడికిలంత నా గుండెను కానుకగా యిస్తానులే!" అని కళ్ళతో చెప్పాను. ఆ తర్వాత అది నా దగ్గర కనిపించక ఖంగారు పడుతుంటే "నీ హృదయం నా దగ్గరకు పదిలంగా చేరింది" అని అతని దగ్గర నుంచీ లెటరు వచ్చింది. అదీ సంగతి!"

రమేష్... రాజమండ్రి... ఆదర్శం... కట్నం తీసుకోకపోవటం... ఏదో సంఘటన లీలగా గుర్తుకు రాసాగింది.

"ఏయ్ నాటీ! పలకవేం!"

దోసిలిలోకి పార్వతి ముఖం తీసుకొని "నా పార్వతీ! నువ్వు నిజంగా అదృష్టవంతు రాలివే!" ఎందుకో నా స్వరంలో నాకు తెలియకుండానే ఏదో మార్దవం తొణికింది.


"అందరూ అలాగే అంటున్నారు కానీ... నాకే ఒకోసారి ఇది కలేమో, చేయిజారి పోతుందేమో అనిపిస్తోంది. ఈ అదృష్టం చాటున ఏవైనా విషాదపు నీడలు దాగున్నా యేమోనని తడబాటు కలాగుతోంది. చాటుగా అమ్మలక్కలు 'అందగాడు, ఉద్యోగం చేస్తూ, కూడా కానీ కట్నం తీసుకోవటం లేదంటే

# నీకు పెళ్ళి—నాకు శిక్షా ?

అతనిలో ఏదైనా లోపమున్నదేమో" అనుకుంటున్నారట! అమ్మ చెప్పింది. నేను మా తం తెగించాను. నాన్నలేని నాకు, మా తాహతులో యింత మంచి సంబంధం ఎలా వస్తుంది? అతనిలో ఏదన్నా లోపం వుంటే అది నా దురదృష్టం అనుకుంటాను. అంతే కానీ, ఒక సహృదయుడు, మంచి మనసుతో నాలాంటి పేద పిల్లను పెళ్ళాడతానంటే పిచ్చి పిచ్చి ఆలోచనలతో కాదనటం నాకు చేత కాలేదు! నువ్వు చెప్పు! నా నిర్ణయంలో పొరపాటేమైనా వుందంటావా?"

"పార్వతీ! నీ జీవిత సమస్యను గురించి యింత చక్కగా ఆలోచించి చేసిన నిర్ణయంలో పొరపాటు ఎందుకుంటుంది? జీవితంలో ఒకే ఒక్కసారి యెదురయ్యే అదృష్టాన్ని యింత చక్కగా ఉపయోగించుకోగలిగిన నిన్ను తప్పక కంగ్రాచ్యులేట్ చెయ్యాలి! వేరే ఆలోచనలతో నీ మనస్సు పాడుచేసుకోకు విష్ యు ఆల్ ది బెస్ట్! మరి, నీ వుద్యోగంఎలా? రాజీనామా ఇస్తున్నావా?"

"ఊహు! తమ్ముడు, చెల్లెలు యింకా చిన్నవాళ్ళు. అమ్మ కూడా ఒంటరిదే! వాళ్ళను ఎలా వదిలేయను చెప్పు? నేను వుద్యోగం చేయటం వారికిష్టమే! నేను రాజమండ్రికి




ట్రాన్స్‌ఫర్ చేయించుకోవటానికి ప్రయత్నిస్తున్నాను. బహుశ రెండు నెలలో వీలు కావచ్చు! ఈలోపల ఆషాఢమాసం గడుస్తా వుస్తాయిగా! ఆ తర్వాత అమ్మా వాళ్ళని నాతో తీసికెళ్ళిపోతాను" అన్నది పార్వతి నవ్వుతూ అంతలోనే టైం చూసుకొని, "మై డియర్ రోగ్! నేనిలా కబుర్లు చెబుతుంటే నా మీద మరత్తు మందు జల్లుతావా టైం తెలియకుండా! ఈ పాటికి అమ్మ ఆరడుగుల ఎత్తున ఎగురుతూ శివతాండవ నృత్యం చేస్తుంటుంది నే నింకా రాలేదని. మళ్ళీ మళ్ళీ బ్రతిమాలించుకోక మంచి పిల్లలా వారం రోజులు ముందు వచ్చేయ్! షాపింగ్ అంతా మనదే! రాకపోతే నీ జత పచ్చి!" అంటూ వెడింగ్ కారు నా ముందుంచి వెళ్ళబోతూ, "అరె!" అని చటుక్కున ముందుకు వంగి నా బుగ్గమీద ముద్దు పెట్టుకొని, ఎంత హడావుడిగా వచ్చిందో, అంత త్వరగా వెళ్ళిపోయింది పార్వతి.

అనాలోచితంగా వెడ్డింగ్ కార్డు చూస్తున్న దృక్కులు "రమేష్" అన్నచోట ఆగిపోయాయి. నా ప్రమేయం లేకుండానే మూడు నెలల క్రిందట మా యింట్లో జరిగిన సంఘటన నా కళ్ళముందు కదిలింది.

"ఒరే రావుడూ! నువ్వు లక్ష చెప్పు కోటి చెప్పు! నాకీ సంబంధం ససేమిరా నచ్చలేదు! అబ్బాయి బియ్యే చదివాడుట! లక్షణంగా ఉద్యోగం చేసుకుంటున్నాడట! కట్నంమాత్రం అక్కరలేదుట! పిచ్చివాడివి నువ్వు పులకాటు పడుతున్నావుగానీ, ధనం నీ వరికైనా చేదుటా! ఆ అబ్బాయిలోనో, ఆ వంశం లోనో ఏదో లొసుగు వుంది. అది కప్పిపుచ్చ టానికి ఆదర్శమని పెట్టి, మసి పూసిన మారేడు కాయను మనకంటుగడదామని వాళ్ళ నిత్తురా అబ్బీ!"

"అయ్యో! అది కాదే అమ్మా! ఈనాటి కుర్రవాళ్ళకు అదో మోజు. అదో ఉత్సాహం! అంతేగానీ, నిక్షేపం లాంటి అబ్బాయికి లోపం అంటగడితే ఎలా?"

"ఆహా! అలాగేం! నేను పెద్దదాన్ని. నాకు తోచిన మంచేదో నేను చెప్పాను నీ కూతురు కిష్టమైందని దాని మాటకే విలువిచ్చి, ఈ సంబంధమే ఖాయం చేసే ట్లయితే మేం దేనికి? మా పెద్దరికాలు దేనికి? సాయంత్రమే కాశీకి పోతాను! చస్తే

**ఆంధ్రపత్రిక**

దినపత్రిక చదవండి.

- సాహిత్య సేవకు
- సాహిత్య స్థాయికి
- తాజా వార్తలకు
- కొత్త శీర్షికలకు

చదవండి!



డా॥ పి. వి. కె. రావ్, B. A.,

వైద్యవిద్వాన్ వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.



వివాహము గాకుండా చేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.

పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావ్స్ క్లినిక్,

కె. బి. రోడ్, తెనాలి,

ఫోన్ : 700, 1010.



రవి సెక్యూరిటీస్ కంపెనీ

పోస్టు బాక్స్ నం. 4,

దేవాలయం వీధి, కాకినాడ.

ఆకర్షణీయమైన వడ్డీరేట్లపై డిపాజిట్లు స్వీకరింపబడును ఒక సం. నకు 16%, రెండు సం.లకు 17%, మూడు సం.లకు 18% వడ్డీ పూర్తి సెక్యూరిటీపై ఇవ్వ బడును. కోరిన వెంటనే డిపాజిట్ తిరిగి తీసుకొనే సదుపాయం గలదు. వివరములకు సంప్రదించండి : ప్రొప్రయిటర్ :

చందలాడ వీరభద్రరావు.







## నీకు పెళ్ళీ—నాకు శిక్షా?

మీ గడప తొక్కను!'' అంటూ ధుమధుమలాడుతూ బామ్మ లోపలికి వెళ్ళిపోయింది.

వెంటనే అమ్మ అందుకుని "చూడండి! మనకు పెద్ద ఆస్తులేమీ లేకపోయినా, అది చివరిపిల్ల మనకు. అచ్చట ముచ్చట తీర్చుకోను యింకా వివరున్నారు గనుక. అనక మనం కలో, గంజో తాగినా పిల్ల మంచికంటె కావాల్సిందేముంది? లక్షణంగా వున్నంతలో కట్నం యిచ్చి వైభవంగా పెళ్ళి చేయక, నిరాడంబరంగా చెయ్యాల్సిన ఖర్మం మనకేం పట్టిందండి? చిన్నపిల్ల! అది చెప్పినట్లు విని అత్తగారి మనసు నొప్పించ కండి!''

"నువ్వు అలా అంటావేం రాజ్యం? ఇరవై యేళ్ళు నిండిన నీ కూతురు యింకా చిన్నపిల్లా! దాని భవిష్యత్తు గురించి అది ఆలోచించుకోలేదూ?''

"అయితే యిదే మీ చివరి నిశ్చయమన్న మాట! ముగ్గురాడపిల్లలకీ ఘనంగా పెళ్ళిళ్ళు చేసి, దీని బ్రతుకిలా చేస్తారా? పెద్దవారౌతున్నకొద్దీ మీకు బొత్తిగా మతిపోతున్నది! మీరిలాగే చేస్తానంటే నేనే నుయ్యో గొయ్యో చూసుకోవటం ఖాయం!'' అంటూ నిష్క్రమించింది అమ్మ.

"ఏదో పేదవాళ్ళింట్లో పెళ్ళిలాగా నిరాడంబరంగా జరిగితే చూస్తూ ఊరుకోగలిగిన ఓర్పు "మీ బావకు కట్నం వింతరా'' అని మా ఫ్రెండ్స్ అడిగితే, "మా బావ ఆదర్శ పురుషుడోయ్! అందుకని కట్నం తీసుకోలేదు!'' అని చెప్పుకోగలిగే ఉదారత నాలో లేదు! నాకి పెళ్ళి అసలిష్టం లేదు'' అని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసి బయటకు వెళ్ళిపోయాడు అన్నయ్య.

నిస్సహాయంగా నా వంక చూసే నాన్నకు ఏ బదులూ యివ్వలేక వుబికివచ్చే కన్నీటిని ఆపుకుంటూ నిశ్శబ్దంగా నా గదిలోకి వెళ్ళిపోయాను.

మూఢనమ్మకాల బామ్మ...

మూర్ఖపు పట్టుదల గల్గిన అమ్మ...

వేష భాషలలో మాత్రమే ఆధునికత కల్గిన అన్నయ్య...

వీళ్ళని ఎదిరించి నేను పొందలేని వ్యక్తిని పార్వతి పొందుతున్నదని తెలిసినప్పుడు, ఆ వ్యక్తి విలువ మరెన్నో రెట్లు పెరిగినట్లని

### టెలిఫోన్ల పెరుగుదల

టెలిఫోన్లు ప్రపంచమంతటా విస్తారంగా వ్యాపించి రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నాయి. పశ్చిమ జర్మనీలోని సీమెన్స్ సంస్థ అందచేసిన వివరాల ప్రకారం ప్రపంచంలో టెలిఫోన్ల సంఖ్య ప్రతి సంవత్సరం ఆరు శాతం చొప్పున పెరుగుచున్నాయి. ప్రపంచంలో ప్రతి వంద మందిలో పదకొండుమందికి టెలిఫోన్లు వున్నాయి. ప్రపంచమంతటా సుమారు 50 కోట్ల టెలిఫోన్లు వున్నాయి. అందులో సుమారు సగానికి పైగా అమెరికాలో వున్నాయి. పశ్చిమజర్మనీలో టెలిఫోన్లకి విపరీతమైన గిరాకీ, రద్దీ వుంది.

పించింది నాకు. నిశ్చయంగా యిది అసూయ కాదు... ఆదర్శాన్ని అర్థం చేసుకోలేని పెద్దల నిర్ణయాన్ని ఎదిరించలేని నా అశక్తత...!

"అమ్మాయ్! ఇంకా మేడమీద ఏం చేస్తున్నావ్? చీకటి పడినా లైటు వేసుకోలేదూ? త్వరగా భోజనానికి రారాదూ, మీ అన్నయ్య, నాన్నగారు వచ్చేసరికి పొద్దుపోవచ్చు...'' అమ్మ పిలుపుతో ఆలోచనలను అవతలకు నెట్టివేస్తుంటే, నాఒళ్ళోంచి జారి పడ్డాయి పార్వతి వెడ్డింగ్ కార్డు, శరత్ "దేవదాసు'' ఎన్నిసార్లు చదివినా ఆ పుస్తకంలో చైతన్యవంతంగా అనిపించే ఒకే ఒక వాక్యం "ఆ పాదాల వద్ద నా కింత చోటియ్యి దేవదా!'' అన్న పార్వతి మాటలు గుర్తుకువచ్చాయి. కానీ, ధైర్యంగా ఆ చేయి అందుకోలేని దేవదాసు తన జీవితం అంతా పరితపించినా తిరిగి ఆ అవకాశాన్ని పొందలేకపోయాడు. పతనమైనాడు. జీవితంలో ఒక్కసారి మాత్రమే అదృష్టం వెతుక్కుంటూ వచ్చే అవకాశాన్ని చేజారవిడుచుకుంటే అదే మరొకరి చేతజిక్కి, మరింత విలువను సంతరించుకుని, మనం పోగొట్టుకున్నదాని విలువ ఎంతో కొట్టొచ్చినట్లు వ్యక్తపరుస్తుంది. ఈ ఆలోచనే ముందుంటే... కళ్ళలో నిలిచిన చీకటి తెరలు చూపుకు అడ్డం నిలిచి, నా చుట్టూ చీకటిని మరింత దట్టంగా చేశాయి.